# ఉద్యోగం దొరికింది

-గుమ్మా నిత్యకళ్యాణమ్మ

తెల్లవారు జామున నాలుగు గంటలకు పాసింజరులో ఎక్కి మూడు గంటలు ప్రయాణం చేసి రైలు దిగి బయటకు రాగానే రిక్షా కావాలా అంటూ ఈగల్లా ముసురుకున్నారు రిక్షావాలాలు సూర్యనారాయణను.

"మంచి లాడ్జికి తీసుకుపోతాను. నూరు రూపాయలే రూం రెంట్" అన్నాడొకడు.

'లాడ్జికా? అమ్మ బాబోయ్' అనుకున్నాడు సూర్యనారాయణ. అతనికి గత అనుభవం గుర్తుకొచ్చింది. అతను బి.కాం. పరీక్ష పాసైన ఆరు నెలల తరువాత రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి ఇంటర్వ్యూకి రమ్మనమని పిలిచిన సందర్భం.

ఆ ఉత్తరం చూడగానే కొండెక్కినంత సంతోషం కలిగింది. అతని మిత్రులు తెగ అభినందించేరు. దొరకబోయేది రైల్వే ఉద్యోగం. పాసులు పిటీఓలకు కొదవ వుండదు.

"అన్నయ్యా! నీ మొదటి జీతంతో నాకు డ్రస్ కొనివ్వాలి" అని ఫర్మాయించింది సూర్యనారాయణ చెల్లెలు సరోజ.

"తప్పకుండా" అన్నాడు.

"ఇప్పటి నుంచి నీ గొంతెమ్మ కోర్కెలేమిటి? ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగమట. వాడు వెళ్తున్నది ఉద్యోగానికి కాదు, ఇంటర్వ్యూకి" అంది సూర్యనారాయణ తల్లి.

కొడుకు ఉద్యోగస్తుడై నాలుగురాళ్ళు ఆదా చేస్తే దాంతో కూతురి పెళ్ళి చెయ్యొచ్చని ఆమె ఎప్పటి నుంచో కలలు కంటున్నది. వచ్చిన డబ్బు చిల్లర మల్లర ఖర్చులు చేస్తే పిల్ల పెళ్ళి ఎలా చేయగలం అని ఆమె భయం.

"బాబూ! భువనేశ్వర్‌లో నా చిన్ననాటి స్నేహితుడు రమాకాంత్ ఉన్నాడు. వాడి అడ్రసు నా దగ్గరుంది. లాడ్జిలకు డబ్బు పోసే తాహతు మనకేది? ఉద్యోగం దొరికేవరకు డబ్బును వృధా చేయకు" సూర్యనారాయణకు తండ్రి సలహా ఇచ్చాడు.

మోసేవాడికి తెలుస్తుంది కావిడి బరువు. అప్పుడే కాలేజి నుంచి బయటకొచ్చిన సూర్యనారాయణకేం తెలుసు డబ్బు విలువ?

దారి ఖర్చులకని తండ్రి కొంత డబ్బిచ్చాడు. భర్తకు తెలియకుండా సూర్యనారాయణ తల్లీ కొడుకు చేతిలో నాలుగు వందలుంచింది.

తండ్రిని నొప్పించడం ఇష్టంలేక అతనిచ్చిన అడ్రసు తీసుకున్నాడు.

రిక్షావాడు నాలుగు సందులు తిప్పి ఒక లాడ్జికి తీసుకువచ్చి, వాడే కౌంటరులో మాట్లాడి నూరు రూపాయలకు గది ఇప్పించాడు.

గదిలో అడుగు పెట్టిన సూర్యనారాయణ కళ్ళు తిరిగాయి. గది నిండా దుమ్ము ధూళి పేరుకుపోయింది. మంచం మీద చిరిగిన పరుపు, మాసిన దుప్పటి, కవరు లేని నూనె మరకల తలగడా. అద్దంలో అసలు ముఖం కనిపించలేదు. ఫ్యాన్ వేశాడు. అది రైలింజన్‌లా శబ్దం చేస్తూ, తాగిన వాడిలా ఊగిపోతూ వుంటే మీద పడుతుందేమోనని భయమేసి స్విచ్ ఆఫ్ చేశాడు. గాలి, వెలుతురు కోసం కిటికీ తెరిచాడు. వెంటనే భరించలేని దుర్గంధం ఒక్కమారు గదిలో ప్రవేశించింది. బయట మురికి కాలువ.

వెంటనే గది ఖాళీచేసి పారిపోవాలని అనిపించింది. కాని నూరు రూపాయలిచ్చాడే. ఎలాగో స్నానం అయిందనిపించి, డ్రస్ వేసుకుని ఇంటర్వ్యూ స్థలానికి బయలుదేరాడు.

ఆనాడే అనుకున్నాడు మరెప్పుడూ రిక్షావాడి మాటలకు మోసపోయి లాడ్జిలో దిగకూడదని.

❖ ❖ ❖

ఇంటర్వ్యూలో ఎలాంటి ప్రశ్నలు వేస్తారు. తను ఎలా ప్రిపేరు కావాలి అని గత రెండు రోజులుగా ఆలోచిస్తున్నాడు. చివరకు రైల్లోనూ అవే ఆలోచనలు. గత ఇంటర్వ్యూలలో తను ఎందుకు సఫలం కాలేకపోయాడు.

పరిపరి విధాల మనస్సు వికలమైనందువలన ఎక్కడ బసచేయాలో ఆ విషయం ఆలోచించనేలేదు.

రిక్షా వాళ్ళకు తనే సమాధానం చెప్పకపోయేసరికి వాళ్ళు వెళ్ళిపోయారు.

ఇప్పుడు తన కర్తవ్యం ఏమిటి?

తిరిగి లాడ్జినే ఆశ్రయించాలా?

## ప్లాట్ ఫాం

ఇంకా చెప్పాల్సిందేంతో ఉంది
గొంతు పెగలక చిక్కువడ్డమాట
కన్నీళ్ళు కమ్మి మసకైతున్న చూపు
ఓ పట్టాన కుదురుకోవు

మర్లేసుకుంటున్న అనుభవంతో
సమయం మరింత బరువెక్కుతుంది
వెనక్కి నెట్టేస్తున్న కొద్దీ
రెండు ప్రాణాల్ని దూరం చేస్తున్న దుఃఖం
చెలియలికట్ట దాటుతుంది.
సాగదోలడం కోసం
ప్లాట్‌ఫాం దాకా సాగి వచ్చిన తీగలు
సాగనంపినాక చిన్నబుచ్చుకుని
వెనకకు చుట్టుకుపోతయి.

సమూహాలుగా విడివడ్డ నిరీక్షణలోకి
రైలుకూత పెడుతూ వస్తుంది
హైరానా తలకెత్తుకుని
చేతుల్లో, గుండెల్లో బరువుతో
అడుగులు పరుగందుకుంటాయి.

తరలిపోతున్న క్షణం
దేహంలోంచి దేహం వేరుపడుతున్నట్టు
ప్రాణంలోంచి ప్రాణం కదిలిపోతున్నట్టు
ఊపిరి రెండుగా చీలి
రైలు కూత వెంట కదిలిపోతున్నట్టు
ఓ దిగులు కమ్ముకుంటుంది.

డోరు దగ్గర ముసురు
కిటికీల దగ్గర ముసురు
రైలు చుట్టూ
అప్పగింతల వీడ్కోళ్ళ
మేఘాల ముసురు

ఎన్ని చెప్పినా
పూర్తిగా చెప్పలేకపోయినదేదో
గొంతులో ఇరుక్కుపోతుంది.
ప్లాట్‌ఫాం అంతా
వానకురిసి వెలిసిన బురద
ఏదో కోల్పోయిన లోటు
రంగులన్నీ ఎగిరిపోయిన శూన్యం.
చెప్పలేక మిగిలిపోయిన మాటలు
పొడి మంచు పూలై రాల్తుంటాయి.

దిగబెట్టిన లగేజికంటే
దింపుకున్న బాధ్యతల కంటే
రెట్టింపైన వీడ్కోలు భారం

మళ్ళీ మరో సాగదోలుడు సందడితో
ప్లాట్‌ఫాం
మళ్ళీ ఓ వరదగూడు

–వఝల శివకుమార్

సూర్యనారాయణ మేనత్త శారద ఇక్కడే వుంది. ఆమె ఇంటికి వెళ్తే?

గతంలో ఓ మారు ఇదే పనిమీద వచ్చి మేనత్త ఇంట్లోనే దిగాడు సూర్యనారాయణ. స్వంత మేనత్త అయినా ఆమె ఆప్యాయత కనబరచలేదు. ముక్కుబడిగా పలకరించింది. నాలుగేళ్ళ క్రితం వాళ్ళు సకుటుంబంగా తమ ఇంటికి వచ్చినప్పుడు తన తల్లీ దండ్రీ వాళ్ళనెంత ఆప్యాయంగా చూశారో సూర్యనారాయణ మరిచిపోలేదు. ఉన్న నాలుగు రోజులు వాళ్ళకు విందు భోజనాలు అమర్చారు. వెళ్ళిపోతున్నప్పుడు మేనత్తకు పసుపు కుంకుమతో పాటు అందరికీ బట్టలు పెట్టారు. మరి మేనత్తకు అవేవీ గుర్తులేవా?

దిక్కులు చూస్తూ కూర్చున్నాడు. ఓ గంట తరువాత టీ ఇచ్చిందామె. ఎలాంటి కుశల ప్రశ్నలు లేవు. తన తల్లీ దండ్రీ గురించి ఆమె అడగలేదు.

"ఏమి పనిమీద వచ్చావు? ఎన్నాళ్ళుంటావు?"

సూర్యనారాయణకు ఆశ్చర్యమే కాదు బాధ కూడా కలిగింది. ఆమె వేయవలసిన ప్రశ్న అదా?

"అత్తయ్యా! ఇంటర్వ్యూకని వచ్చాను. సాయంత్రం బండిలో వెళ్ళిపోతాను" అన్నాడు.

"అలాగే అనుకున్నానులే. ఇది మహా పట్నం. చుట్టాలు, బంధువులకు కొదవలేదు. కొందరు ఇంటర్వ్యూలకని, పరీక్షలకని నీలా వస్తారు. కొందరు పెళ్ళి సంబంధాల కోసం వస్తారు. ఇంకా కొంత మంది ఈ ఊర్లో వింతలు, విశేషాలు చూడ్డానికని వస్తారు. మరికొందరు ఏవో లావాదేవీల సంబంధంగా వస్తారు. సూర్యం నువ్వు ఒక పూట కోసం వచ్చావని కాదు కాని మా ఇల్లొక ధర్మసత్రం అనుకో" అందామె.

చెంపమీద ఫెడీమని కొట్టినట్లనిపించింది సూర్యనారాయణకు. తనేం ఆమెకు దూరమా? స్వయాన మేనత్త. రాక రాక ఒక పూట కోసం వచ్చాడు. ఉన్న పాటున వెళ్ళిపోవాలనుకున్నాడు. కాని తను ఇంటర్వ్యూకి వెళ్ళాలి. ఇంకా స్నానమైనా కాలేదు. కోపాన్ని, దుఃఖాన్ని లోలోనే దిగమింగుకొని "అత్తయ్యా! స్నానం చెయ్యాలి, బాత్‌రూం ఎటు?" అన్నాడు.

"ఆ మాట అంటావని తెలుసు. ఇంట్లో కుళాయి వున్నా ఏం లాభం? చుక్క నీరు రాదు. తెల్లవారు జాముని నాలుగు గంటలకు ట్యాంకర్ వస్తుంది. వీధిలోని వారితో దెబ్బలాడి, కుమ్ములాడి నేనూ, మీ మామయ్యా పది బిందెలు నీళ్ళు తెస్తాం. తప్పుతుందా? అదిగో

స్నానాల గది" అంది.

❖ ❖ ❖

ఆ మేనత్త ఇంటికి వెళ్ళాలా?

ఉహూ!ం చస్తే వెళ్ళడు.

మరి?

అప్పటికే రిక్షావాళ్ళు తప్పుకున్నారు.

"ఒరేయ్ సూర్యం!"

వెనుతిరిగి చూశాడు సూర్యనారాయణ.

'ప్రసాద్!'

తనతోపాటు మూడేళ్ళు బి.కాం. చదివిన ప్రసాద్ కనిపించేసరికి సూర్యనారాయణకు ప్రాణాలు లేచి వచ్చినట్లనిపించింది.

"ప్రసాద్! నువ్వు ఇక్కడ....?"

"ఔను! నేనిక్కడ ఎం.కాం. చేస్తున్నాను.

సూర్యనారాయణ తను వచ్చిన పని చెప్పి 'ఎక్కడకు వెళ్ళాలో తోచక ఇలా దిక్కులు చూస్తూ నిల్చున్నాను. దేముడిలా నువ్వు కనిపించేవు' అన్నాడు.

❖ ❖ ❖

"సూర్యం! నీకో మాట చెప్పనా?" సాయంత్రం రైలు ఎక్కించడానికి వచ్చిన ప్రసాద్ అన్నాడు.

"ఏమిటి?"

"మంత్రాలకు చింతకాయలు రాలవు. అలాగే ఇంటర్వ్యూ ఇచ్చినంత మాత్రాన ఉద్యోగం దొరకదు."

"మరైతే ఈ చదువులు వ్యర్థమా? చదువుతున్న వాళ్ళు నిరుద్యోగులుగానే ఉండిపోవాలా? టెస్టులు రాయకుండా, ఇంటర్వ్యూలకు వెళ్ళకుండా వుంటే ఉద్యోగం ఎగిరి మన దగ్గరకు వస్తుందా?"

"నా అభిప్రాయం అది కాదు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజీలలో ఏడాది ఏడాదికి గ్రాఫ్ మీదకే పోతున్నది. మన దేశంలో ప్రతీ చేతికి పని కల్పించే ప్రభుత్వాలూ లేవు. పథకాలూ లేవు. పోతే చదువులు వ్యర్థమనను. మనంతట మనమే ఏదో దారి చూసుకోవాలి."

"ఏ దారి? గోదారా?" ఇంత చదువు చదివి, ఉద్యోగం దొరకలేదన్న బాధతో ఆత్మహత్య చేసుకోవాలంటావా?

"నిరాశ పనికిరాదు. ఇప్పటికి పదిహేను ఇంటర్వ్యూలకు వెళ్ళేనంటున్నావు. నీకా అనుభవం ఏ పాఠాలూ నేర్పలేదా? ఉద్యోగం కావాలంటే దానికి రెండే దిక్కులున్నాయి. ఒకటి ఉత్తరం, రెండు దక్షిణం."

మిత్రుడు చెప్పిన విషయాలు సూర్యనారాయణకు తెలియనివి కావు. బాధగా నవ్వేడు.

"తాడూ బొంగరం లేనివాడికి రికమెండేషను ఎవరు చేస్తారు? లంచం ఇవ్వగల స్థోమత ఉంటే,

## ఒక్క మాట కోసం..

తల తాకట్టు పెట్టి వేయించిన బోరులో
నీళ్ళు పడక కన్నీళ్ళు పడ్డప్పుడు
పొలం దానంతట అదే కుదించుకు పోయింది.
ఈ ఏడు వర్షాలు తక్కువన్నపుడు
పెద్ద దాని పెళ్ళి మరో ఏడు వాయిదా..

పొలంలోని బక్క చిక్కిన కాలువలో
రాజకీయం అడ్డుపడి
ప్రతి నీటి బొట్టునూ కబ్జా చేసినపుడు
ఎండిన వరినాట్లు మద్దతు ధర లేక
దళారులు దోచుకు తిన్నపుడు
కుదవ పెట్టిన నగలను మర్చిపోయాడు

అప్పులోళ్ళకు బయపడి
రోడ్డుపై ఠీవిగా నడవలేక
ముళ్ళ పొదల దారి వెంట నడిచిన రోజు
మనసు పడిన అంతర్మథనానికి
కాలిలో దిగిన గాజుపెంకులే
అమాయక సాక్ష్యాలు...

న్యాయం కోసం అధికార్లను అడ్డగించినపుడు
వీపుపై విరిగిన లాఠీ ఓ గుణపాఠమైంది.

దయ చూడమని అడిగితే
ఇది ప్రతిపక్షాల నిర్వాకమని ఒకరు
కాదు పాలకుల అసమర్థతని మరొకరూ
ఓటు వేసిన వేలును రాతితో చితక కొట్టాడు
చిందిన రక్తపు బొట్లు వారి ముఖాన
'తూ' - మని ఉమ్మేశాయి.

పందికొక్కులకు ఉచ్చు బిగించిన నైపుణ్యం
ఇలా పనికి వచ్చినందుకు
ఓ నైరాశ్యపు మందహాసం

జీవితం చివరి మెట్టుపై నిలబడ్డాడు
అతను చూసేది నాలుగు చినుకుల కోసం
గుప్పెడు గింజల కోసం
కాసిన్ని మమతల కోసం
మేమున్నామనే ఒక్క మాటకోసం.

-పెళ్ళూరు సునీల్

అది మదుపుగా పెట్టి ఏదో చిల్లరకొట్టు పెట్టుకోవచ్చు. ప్రసాద్ ఓ పర్యాయం మేం మోసపోయాం. ఉద్యోగం ఇప్పిస్తాను. పాతిక వేలు ఇవ్వండి అని ఒకతను హామీ ఇచ్చి మా నాన్న దగ్గర పాతికవేలు తీసుకున్నాడు. ఉద్యోగం దొరకనూ లేదు, ఇచ్చిన సొమ్ము తిరిగి రానూ లేదు."

ఇంతలో రైలు రావటంతో సూర్యనారాయణ స్నేహితుడికి థ్యాంక్స్ చెప్పి బండి ఎక్కాడు.

❖ ❖ ❖

"ప్రసాద్! నీవు మంచి సలహా ఇచ్చి నన్ను ఒడ్డుకి చేర్చావు. నీ మేలు మరువలేను" అన్నాడు సూర్యనారాయణ.

సూర్యనారాయణ ఇచ్చిన మిఠాయి పేకెట్ అందుకొని "సూర్యం! ఉద్యోగం దొరికిందా? ఎక్కడ? జీతం ఎంత? ఉత్తరమా, దక్షిణమా? ఏ చిట్కా ఫలించింది?" అన్నాడు ప్రసాద్.

"దక్షిణమే!"

"ధనం మూలం ఇదం జగత్తు అని ఊరికే అనలేదు మన పెద్దలు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం సర్వత్రా వ్యాపించిన మనదేశంలో లంచమీయనిదే ఏ పనులూ జరగవు. ఇంతకీ ఏ ఉద్యోగం దొరికిందో చెప్పలేదు."

"నీవు చెప్పింది పచ్చి నిజం. అయితే నీవు పొరపాటు పడుతున్నావు. ముందే చెప్పానుగా రికమెండ్ చేసేవాళ్ళు మాకు లేరు. లంచం ఇచ్చే స్థోమత లేదు. ఇప్పుడు నేను ఉద్యోగాలు ఇప్పించే బ్రోకర్ని. ఈ ఉద్యోగంలో పెట్టుబడి బహు స్వల్పం. ఆదాయం గజిటెడ్ ఆఫీసరుకు తీసిపోదు."

"నాకేం అర్థం కాలేదు. అసలు నీకే ఉద్యోగం దొరకలేదు. ఇతరులకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నావా?"

"ఔను ప్రసాద్! చాలా రోజులు ఆలోచించాను. ఇంటర్వ్యూలిచ్చినంత మాత్రాన ఉద్యోగం దొరికే అదృష్టం లేదని తేలిపోయింది. అయితే ఆ అనుభవం పనికొచ్చింది."

"నీ మాటలు అర్థం కావటం లేదు"

"విపులంగా చెప్తాను. ఇంటర్వ్యూ కార్డు రాగానే ఎవరో వచ్చి ఉద్యోగం ఇప్పిస్తాను. ఖర్చు ఇంత అవుతుంది అనేవారు. ఒకమారు చేతులు కాల్చుకున్నాం. ఎవర్నీ నమ్మలేం కదా? అయితే నాకు ఓ ఆలోచన వచ్చింది. వెంటనే న్యూస్‌పేపర్లలో ఉద్యోగ ప్రకటనలు చదవడం, ఎక్కడ ఏ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతున్నాయో తెలుసుకోవడం. ఆ తరువాత నాలుగైదు వందలు ఖర్చుచేసి ఆ ఇంటర్వ్యూకి పిలవబడ్డ అభ్యర్థుల పేర్లు, అడ్రసులు సంపాదించి, మనకు అందుబాటులో వున్న కొందరి ఇళ్ళకు వెళ్ళి, మీరు ఫలానా ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకి వెళ్తున్నారుగా, ఆ ఇంటర్వ్యూ బోర్డులో మా మేనమామ సీనియర్ మెంబరు. అతనే నన్ను మీ వద్దకు పంపించాడు. ఏభైవేలిస్తే ఆ ఉద్యోగం మీ స్వంతం అవుతుంది. అదికాక నా ఖర్చులకు మరో వెయ్యి అదనంగా ఇవ్వాలి. ఒకవేళ ఏ పరిస్థితుల్లోనైనా ఉద్యోగం మీకు రాకపోతే మీ ఏభైవేలు తిరిగి ఇచ్చేస్తాను అని నమ్మబలికేవాడిని."

"నీ మాటలు వాళ్ళు నమ్మేవారా?"

"ఔను! ఒకంతట నమ్మేవారు కాదు. కొందరు అసలు నమ్మేవారు కాదు. అయితే కొందర్ని నమ్మించగలిగేవాడిని. ఉన్నవి మూడో నాలుగో పోస్టులు. ఇప్పుడు మీరు నన్ను నమ్మకపోతే వేరెవరో ఆ లంచం పారేసి తన్నుకుపోతారు అనేవాడిని. ఆశ అనేది చావదు. ఉద్యోగం దొరక్క బాధపడుతున్నవారు నన్ను నమ్మేవారు. ఉద్యోగం రాకపోతే డబ్బు వాపసు చేస్తానంటే వారికి నా మాటలు నమ్మికను కలిగించేవి. ఇలా అయిదారు పార్టీలు దొరికేవి."

"అయితే ఆ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబరుకి, ఆ కాండిడేటుకి నీవు వారధివా?"

"అబ్బే! ఆ బోర్డుతో నాకసలు పనిలేదు. నేనావేపుకే వెళ్ళను. నా అదృష్టం బాగుండి అందులో ఏ ఒక్కరికి జాబ్ దొరికినా నాకు ఏభైవేలు మిగులుతాయి. మిగతా వారి డబ్బు తిరిగి ఇచ్చేస్తాను. అయితే ఖర్చు లెక్కువయ్యాయి. మరొక వెయ్యి అదనంగా ఖర్చు అయిందంటాను. నలభై తొమ్మిది వేలు చేతిలో పడగానే వాళ్ళూ సంతృప్తి చెందుతారు. ఇలా పాతిక ముప్ఫై మందిని బుట్టలో వేసుకుంటే చాలు."

"బాగుంది. నీ బండారం బయటపడితే నీకు శ్రీకృష్ణ జన్మస్థానమే గతి" అన్నాడు ప్రసాద్.

"అలా జరగదు. నా మీద ఎవరికీ అపనమ్మకం కలగదు. ఉద్యోగం దొరికినవాళ్ళు అది నా కారణంగానే అని భావిస్తారు. ఎవరికైతే ఉద్యోగం దొరకలేదో వాళ్ళు నా మూలంగా నష్టపోయింది బహు స్వల్పం. నన్ను నిజాయితీపరుడనే వారు భావిస్తారు" అన్నాడు సూర్యనారాయణ. ■